



# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita



## Jagadguru Vani అనుగ్రహ భాషణం  సహాయానికి సరైన మార్గం



ఇతరులకు సహాయపడే అవకాశం, మానవ జీవితంలో ప్రతి ఒక్కరికీ కొన్ని సార్లు రావచ్చును. అతని మనస్సు కూడా అలా ఉపకారం చేయటానికి మొగ్గు చూపవచ్చును. అలాంటి సమయాల్లో అతను వివేకముతో వ్యవహరించాలి. సహాయం చేయడానికి ముందు, ఆ సహాయం ఆ అభ్యర్థన చేసిన వ్యక్తికి ఉపయోగకరంగా ఉంటుందా లేదా అని జాగ్రత్తగా  పరిశీలించాలి. ఒకవేళ ఆ అభ్యర్థన దారుడు మన సహాయం వలన, అతని సమస్య నుండి బయటపడతాడు అని అనుకుంటే, అప్పుడు మనం అతనికి తప్పక సహాయం చేయవచ్చును.

ఉదాహరణకు, మనము ఒక విద్యావంతుడైన విద్యార్థికి అతని స్కూల్ ఫీజు కట్టి సహాయపడవచ్చును. ఒక మంచి వ్యక్తికి అతని కుమార్తె వివాహ ఖర్చుల అవసరార్థం ధనం సహాయం చేయవచ్చును. ఇవి చాలా ప్రశంసనీయమైనవి,  కాబట్టి వీరికి సహాయం చేయవచ్చును.  వారు సహాయకులకు కూడా ప్రయోజనాలను తెస్తారు.

**ఏకమపి సతాం సుకృతం వికసతి తైలం యథా జలే న్యస్తం |**
**అసతాముపకారశతం సంకుచతి సుశీతలే ఘృతవత్ ||**


పెద్దలు ఓ సూక్తి అన్నారు...."ఓ మంచి వ్యక్తికి అందించిన సహాయం నీటిలో కలిపిన నూనె లాగా విస్తరిస్తుంది. అదే ఒక దుర్మార్గుడికి వందసార్లు చేసిన సహాయం కూడా శీతాకాలం లోని నెయ్యి లాగా ఘనీభవించి కుంచించుకుపోతుంది, విస్తరించదు”.   దీన్ని బాగా అర్థం చేసుకోవడం ద్వారా, అర్హత ఉన్నవారికి మాత్రమే జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత సహాయం చేయాలి మనం.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ  భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Śrī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji

## నమామి భగవత్పాదం

### CHAPTER 9. శ్రీ శంకరులు మరియు కుమరిల భట్టు




వ్యాసుడు వెళ్ళిన తరువాత, శంకరులు భరత భూమి మొత్తాన్ని ఆధ్యాత్మికంగా జయించడం ప్రారంభించినారు. తన ప్రయాణాన్ని ప్రారంభించిన శంకరులు వేదముల యొక్క ఆచార కాండను గట్టిగా సమర్థించే కుమరిల భట్టును జయించాలనే ఉద్దేశ్యంతో ప్రయాగకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ప్రయాగ చేరుకున్న తరువాత, కుమరిల భట్టు తనకు బౌద్ధమత సూత్రాలను నేర్పించిన తన గురువుకు ద్రోహం చేసినందుకు ప్రాయశ్చిత్త చర్యగా అగ్ని ప్రవేశం చేయబోతున్నారని తెలుసుకున్నారు. శ్రీ శంకరులు కుమరిల భట్టు ఉన్న ప్రదేశానికి పరుగెత్తాడు, అప్పటికే అతను పొట్టు పొయ్యిలో నిలబడి ఉండటాన్ని చూశాడు. కుమరిల భట్టు శంకరుడిని గుర్తించి, బౌద్ధులకు వ్యతిరేకంగా అతను చేసిన కృషిని, శ్రీ శంకరుని భాష్యాల గురించి అతని అవగాహనను మరియు తన భాష్యము లపై ఒక వార్తిక (వివరణాత్మక గ్రంథం) రాయాలనే తన కోరికను వివరించినాడు. కుమరిల భట్టు తన ప్రాయశ్చిత్త ప్రతిజ్ఞను ఉల్లంఘించే స్థితిలో తాను లేనని, అందువల్ల వార్తిక పనిని చేపట్టలేకపోయానని వివరించాడు. అద్వైత సిద్ధాంతాన్ని పరిరక్షించడానికి శ్రీ శంకరుడు జన్మించాడని, శ్రీ శంకరుని చూడగానే తాను పాపరహితుడయ్యానని ఆయన తన విశ్వాసమును వ్యక్తం చేశినారు.

దానికి శంకరుడు ఇలా జవాబిచ్చాడు, 'నేను మిమ్మల్ని శివుని కుమారుడైన స్కందుని అవతారంగా గుర్తిస్తున్నాను. పాపం మిమ్మల్ని ఎప్పటికీ ప్రభావితం చేయదు. మంటలను ఆర్పడం ద్వారా నేను మిమ్మల్ని రక్షించగలను, మీరు వార్తిక వ్రాయవచ్చును" అని అన్నారు. సత్ప్రవర్తనను గట్టిగా అనుసరించే కుమారిల భట్టు తనని రక్షించే ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించి, దానికి బదులుగా బ్రహ్మ విద్యలో దీక్ష నొసంగమని అభ్యర్థించినాడు. వేదముల యొక్క ఆచార కాండకు గొప్ప ప్రతిపాదకుడిగా ప్రసిద్ధి చెందిన మండన మిశ్రుడ్ని (అతని అసలు పేరు విశ్వరూపుడు) ఓడించగలిగితే, ఆది శంకరులు చేపట్టిన మార్గం లోని అడ్డంకులు అన్నీ తొలగిపోతాయని, అప్పుడు శంకరులు మండన మిశ్రున్ని తన శిష్యునిగా చేసుకొని 10 వ వార్తికమును రచించవచ్చునని కుమరిల భట్టు అన్నారు. అది విన్న శంకరులు, కుమారిల భట్టుకు బ్రహ్మ జ్ఞానాన్ని ఉపదేశించినారు. శంకరుని ఉపదేశం విన్న కుమారిల భట్టు తన వ్యక్తిత్వ భావాన్ని తొలగించుకొని, ఆత్మ సాక్షాత్కారం పొందినారు. పిమ్మట శంకరులు, బీహార్ లోని మండన మిశ్రుని ప్రదేశము అయిన మాహిష్మతి అనే మహా నగరానికి వెళతాడు. తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ

"Namami Bhagavatpadam' - Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya

## గురు పాదుకా స్తోత్రం

**శమాదిషట్కప్రదవైభవాభ్యాం  సమాధిదానవ్రతదీక్షితాభ్యామ్ ।**

**రమాధవాంఘ్రిస్థిరభక్తిదాభ్యాం  నమో నమః శ్రీగురుపాదుకాభ్యామ్ ॥ 7 ॥**



ఏ పాదములు అయితే మనకు శమదమాది వంటి ఆరు అద్భుతమైన గుణములను ప్రసాదిస్తుందో, సాధకులకు సమాధి దీక్షను అనుగ్రహిస్తుందో, విష్ణు పాద చింతనామృత భక్తిని కలుగజేస్తుందో, అట్టి శ్రీ గురు చరణ పాదుకలకు  నా నమస్కారములు.

**స్వార్చాపరాణామఖిలేష్టదాభ్యాం**
**స్వాహాసహాయాక్షధురంధరాభ్యామ్ ।**

**స్వాంతాచ్ఛభావప్రదపూజనాభ్యాం**
**నమో నమః శ్రీగురుపాదుకాభ్యామ్ ॥ 8 ॥**

గురు సేవ చేసే శిష్యుల యొక్క కోరికలన్నింటినీ తీర్చే,
గురు సేవలో ఎల్లప్పుడూ నిమగ్నమై ఉండే
సాధకులకు సాక్షాత్కార స్థితిని అనుగ్రహించే  గురు పాదుకలకు నమస్కారం .

**కామాది సర్పవ్రజగారుడాభ్యాం వివేక వైరాగ్యనిధిప్రదాభ్యామ్ ।**


**బోధప్రదాభ్యాం ద్రుతమోక్షదాభ్యాం నమో నమః శ్రీగురుపాదుకాభ్యామ్ ॥ 9 ॥**

ఆయనే గరుడ దేవుడు అయి,  మోహమనే సర్పాన్ని తరిమివేస్తాడు,
ఆయనే మహా జ్ఞాని అయి, సాధకుడికి వివేక, వైరాగ్యములు అనే నిధిని అందిస్తాడు,
త్వరలోనే మోక్షాన్ని అనుగ్రహిస్తాడు. అటువంటి నా గురు దేవుళ్ళ పాదుకలకు నమస్కారములు.

**సమాప్తం END**

Our mail ID : info@voiceofjagadguru.com

# గురు అష్టకం స్తోత్రం



**న భోగే న యోగే న వా వాజిరాజౌ | న కాన్తాముఖే నైవ విత్తేషు చిత్తమ్ |**
**మనశ్చేన్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే | తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ || 7 ||**

ఒక వ్యక్తి యొక్క మనస్సు సుఖాల పట్ల, యోగముల పట్ల, ఉత్తమ గుర్రాల పట్ల, ప్రియమైన కాంత ముఖం పట్ల, సంపద పట్ల కూడా ఆసక్తి చూపకపోయినా - గురువు యొక్క పాద పద్మములపై మనస్సు నిలుపకపోతే, దాని వల్ల ప్రయోజనం ఏమిటి? ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం?

**అరణ్యే న వా స్వస్య గేహే న కార్యే | న దేహే మనో వర్తతే మే త్వనర్ఘ్యే |**
**మనశ్చేన్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే | తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ || 8 ||**

ఒకరి మనస్సు ఏకాంతంగా ఉండకపోయినా, ఇంట్లో లేకపోయినా, విధుల్లో లేకపోయినా, ఈ అమూల్యమైన శరీరంలో లేకపోయినా - గురువు యొక్క పాద పద్మములపై మనస్సు నిలుపకపోతే, దాని వల్ల ప్రయోజనం ఏమిటి? ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం?

**గురోరష్టకం యః పఠేత్పుణ్యదేహీ | యతిర్భూపతిర్బ్రహ్మచారి చ గేహీ |**
**లభేద్వాఞ్ఛితార్థం పదం బ్రహ్మసఞ్జ్ఞమ్ | గురోరుక్తవాక్యే మనో యస్య లగ్నం ||9**

గురువును స్తుతిస్తూ ఈ ఎనిమిది శ్లోకాలను పఠించే వ్యక్తి - వారు సన్యాసి అయినా, రాజు అయినా, బ్రహ్మచారి అయినా, లేదా గృహస్థుడైనా - వారి మనస్సు గురువు బోధనలపై దృఢంగా స్థిరపడితే, వారు కోరుకున్న లక్ష్యాలను మరియు బ్రహ్మ జ్ఞానము యొక్క అత్యున్నత స్థితిని పొందుతారు.

**సమాప్తం END**

Our mail ID : info@voiceofjagadguru.com

## ||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

रज्जुसर्पवदात्मानं जीवो ज्ञात्वा भयं वहेत् ।
नाहं जीवः परात्मेति ज्ञातश्चेन्निर्भयो भवेत् ॥ २७ ॥

రజ్జుసర్పవదాత్మానం జీవో జ్ఞాత్వా భయం వహేత్ .
నాహం జీవః పరాత్మేతి జ్ఞాతశ్చేన్నిర్భయో భవేత్ .. 27 ..

తాడును పాముగా భావించే వ్యక్తికి భయం ఉన్నట్లే, తనను తాను జీవుడి గా భావించే వ్యక్తికి కూడా భయం కలుగుతుంది. జీవుడ్ని కాదు, తానే పరమాత్మ అని నిశ్చయ జ్ఞానం కలిగిన నాడు భయం పోయి నిర్భయతను తిరిగి పొందుతాడు.

आत्मावभासयत्येको बुद्ध यादीनीन्द्रियाण्यपि ।
दीपो घटादिवत्स्वात्मा जडैस्तैर्नावभास्यते ॥ २८ ॥

ఆత్మావభాసయత్యేకో బుద్ధ యాదీనీంద్రియాణ్యపి .
దీపో ఘటాదివత్స్వాత్మా జడైస్తైర్నావభాస్యతే .. 28 ..



దీప కాంతి వలన కుండ తదిర వస్తువులు కనిపించినట్లే, ఆత్మ కూడా మనస్సును, ఇంద్రియ అవయవాలను ప్రకాశవంతం చేస్తుంది. ఈ భౌతిక వస్తువులు తమంతటట తాము ప్రకాశించలేవు ఎందుకంటే అవి జడమైనవి.

स्वबोधे नान्यबोधेच्छा बोधरूपतयात्मन: ।
न दीपस्यान्यदीपेच्छा यथा स्वात्मप्रकाशने ॥29॥

స్వబోధే నాన్యబోధేచ్ఛా బోధరూపతయాత్మన: .
న దీపస్యాన్యదీపేచ్ఛా యథా స్వాత్మప్రకాశనే ..29..

His Holiness 35th Jagadguru Shankaracharya Sri Abhinavavidya Tirtha Mahaswamiji,


వెలుగుచున్న దీపము, తన వెలుగును ప్రకాశించడానికి మరో దీపం అవసరం లేదు. అలాగే, ఆత్మ జ్ఞానికి, జ్ఞానం తెలుసుకోవడానికి వేరే జ్ఞానం అవసరం లేదు.

(Will continue….)

Our mail ID : info@voiceofjagadguru.com

**Aparokṣānubhūtī** అపరోక్షానుభూతి

निर्मलो निश्चलोऽनन्त: शुद्धोऽहमजरोऽमर: ।
नाहं देहो ह्यसद्रूपो ज्ञानमित्युच्यते बुधै : ॥२८॥
నిర్మలో నిశ్చలోఽనంత: శుద్ధోఽహమజరోఽమర: .
నాహం దేహో హ్యసద్రూపో జ్ఞానమిత్యుచ్యతే బుధై : ..28..




ఆత్మ నిర్మలమైనది, నేను స్థిరమైన, అపరిమితమైన, పవిత్రమైన, అమరుడిని. నేను అస్తిత్వం లేని శరీరాన్ని కాదు. దీన్నే పండితులు యధార్థమైన జ్ఞానం అని చెబుతున్నారు.

स्वदेहं शोभनं त्यक्त्वा पुरुषाख्यं च संमतम् ।
किं मूर्ख शून्यमात्मानं देहातीतं करोषि भोः ॥ २९॥
స్వదేహం శోభనం త్యక్త్వా పురుషాఖ్యం చ సంమతం .
కిం మూర్ఖ శూన్యమాత్మానం దేహాతీతం కరోషి భోః .. 29..

ఓ మూర్ఖుడా! నీ శరీరంలో నివసిస్తూ, దేహాతీతంగా, శుభప్రదముగా, శ్రుతి చేత బ్రహ్మంతో సమానంగా స్థాపించబడి, ఆనందకరమైన పురుషుడు అని పిలువబడే ఆత్మను ఎందుకు తెలుసుకోలేక పోతున్నావు ?

(SEPTEMBER 19, 2024 at Sringeri The annual Mahaganapati Vakyartha Vidwat Sabha that commenced on September 7, 2024, drew to a conclusion on Sep 19 at around 8:00 PM)

स्वात्मानं शृणु मूर्ख त्वं श्रुत्या युक्त्या च पूरुषम् ।
देहातीतं सदाकारं सुदुर्दर्शं भवादृशाम् ॥ ३०॥
స్వాత్మానం శృణు మూర్ఖ త్వం శ్రుత్యా యుక్త్యా చ పూరుషం .
దేహాతీతం సదాకారం సుదుర్దర్శం భవాదృశాం .. 30..

ఓ మూర్ఖుడా! దేహాతీతమై సత్ స్వరూపమై, నీలోనే భాసిల్లుతున్న ఆత్మ పురుషుడ్ని తెలిసుకోవడం బహు దుర్లభం, అయిననూ శృతి వాఖ్యముల చేత విచారించి తెలుసుకో.

(Will Continue..)

Our mail ID : info@voiceofjagadguru.com

## శృంగేరి లేఖలు (Letters of Sringeri)

**Source: Multifaceted of a Jeevan Mukta**

జగద్గురువులు శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి వారి ఆశీస్సులతో ......

# సంతాన సౌభాగ్యము ఎలా కలిగినది?



పూజ్య గురువులు  జగద్గురువులు శ్రీ శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారు రామేశ్వర  పర్యటనలో వుండగా, అల్లాహ్ పాషా, ఇబ్రహీం అనే ఇద్దరు ముస్లింలు ఆయన దర్శనార్థం వచ్చినారు. అల్లాహ్ పాషా భార్య ఇంతకుముందు ఆరు గర్భస్రావాలు ఎదుర్కొని, సంతాన లేమితో బాధపడుతూ వున్నారు.  సంతాన కోసం, పరమ పూజ్యుల  యొక్క ఆశీర్వాదం కోసం వచ్చినారు వాళ్ళు.  "మీకు ఓ  మంచి కొడుకు పుడతాడు" అని జగద్గురువులు ఆయనను ఆశీర్వదించినారు. శ్రీ గురువుల దయతో కొద్దిరోజుల తర్వాత ఆ జంటకు ఒక మగపిల్లవాడు పుట్టినాడు. జగద్గురువుల కరుణ దొరికితే సంతానం లేని వారికి కూడా సంతానం కలుగుతుంది.

మరొక వ్యక్తి, ఇబ్రహీం, తన వ్యాపారంలో ఎవరో తనకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారని శ్రీ గురు చరణులకు విన్నవించి ప్రార్థించినాడు. అతను పూర్తిగా నిరాశతో ఉన్నాడు, చివరకు తన వ్యాపారాన్ని మూసివేసే స్థితికి చేరుకున్నాడు అతను. తన బాధను శ్రీ గురువులకు చెప్పి వారి అనుగ్రహాన్ని ప్రసాదించమని భక్తితో కోరినాడు.   “త్వరలోనే మీ సమస్యలన్నీ తొలగిపోతాయి మరియు మీరు సంతోషంగా ఉంటారు” అని పరమ పూజ్యులైన శ్రీ గురువులు ఆశీర్వదించినారు. వారు

దీవించినట్లుగానే ఆ ఇబ్బందులను సృష్టిస్తున్నవాడు తొలగి పోయినాడు. అతని నిష్క్రమణతో ఇబ్రహీం వ్యాపారం తిరిగి పుంజుకొని ఎటువంటి అవరోధాలు లేకుండా బాగా అభివృద్ధి చెందినది.

వారి ప్రార్థనలు నెరవేరడంతో, అల్లాహ్ పాషా మరియు ఇబ్రహీం ఇద్దరూ శృంగేరికి వెళ్ళి, పాదపూజ చేయడానికి శ్రీ గురువుల యొక్క అనుమతి కోరినారు. ఇస్లాం మతాను సారము పాద పూజలు నిషిద్ధము కనుక, అలాంటి పూజలు వద్దు అని వారిని సున్నితముగా వారిస్తూ వారికి సలహా ఇచ్చినారు. అప్పుడు వారు మఠమునకు కొన్ని కానుకలు సమర్పించుకోవడానికి అనుమతి ఇవ్వవలసినదిగా అభ్యర్థించారు. జగద్గురువులు వారి ఉత్సాహభరితమైన ప్రార్థనను మన్నించి, వారిని ఆశీర్వదించినారు. ### సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు ### స్వస్తి.

(తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ)

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం....దాసోహం శృంగగిరి నాథ. సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringeri |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>—-------------------------------------<br>B Srimathi Veeramani | Web Director<br>—-----------------<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>—-------------------------------------------------------------------------------<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |

Our mail ID : info@voiceofjagadguru.com